# ఇది రైతు పక్షపాత ప్రభుత్వం

**153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి**

సన్న రకాలకు రూ.500 బోనస్

మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

కోదాడ టౌన్, డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి):

రైతుల శ్రేయస్సే ధ్యేయంగా ప్రస్తుత ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆయన సోమవారం కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతితో కలిసి కోదాడ నియోజకవర్గంలో సుమారు రూ.100 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న మిగతా 2లో..



ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ- సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
NALGONDA - SURYAPET
YADADRI BHUVANAGIRI
మంగళవారం, 03 డిసెంబర్ 2024



# జీవితాలతో చెలగాటమా..?

## భవిష్యత్ ప్రశ్నార్థకమేనా..?!







**నల్లగొండ జిల్లాలో పర్మిషన్ లేని ఏడు ఇంటర్ కళాశాలలు**

- విద్యార్థుల భవిష్యత్తుకు బాధ్యులు ఎవరు?
- నేటితో ముగియనున్న ఇంటర్ పరీక్ష ఫీజు గడువు
- తూతూ మంత్రంగా తనిఖీలు.!
- డిఐఈఓ పై ఎన్ని ఫిర్యాదులు చేసిన చర్యలు శూన్యం
- ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించేనా ?

ఇంటర్మీడియట్ పరీక్షల ఫీజు గడువు నేటితో ముగియనుంది. అయినా జిల్లాలో ఇంటర్ బోర్డు పర్మిషన్ లేకుండా 7 కళాశాలల్లో అడ్మిషన్లు నిర్వహించి తరగతులను నిర్వహిస్తున్నాయి. నేటితో పరీక్ష ఫీజు గడువు ముగియనుండడంతో ఈ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. నవంబర్ 27 వరకు ఇంటర్ పరీక్ష ఫీజు చివరి తేదీ ఉండగా ప్రభుత్వం మరోసారి డిసెంబర్ మూడో తేదీ వరకు గడువు తేదీని పెంచింది. దీంతో మంగళవారం నాటికి పరీక్ష ఫీజు గడువు తేదీ ముగియనుంది. నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలను ఏర్పాటు చేయడంతో ఇంటర్మీడియట్ బోర్డు ఈ కళాశాలలకు అనుమతి ఇవ్వలేదు. గత కొన్ని సంవత్సరాలుగా పరీక్షా తేదీ చివరి డేట్ వరకు ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడం బోర్డులో ప్రైవేటు కళాశాలల యజమానులు వారిని తమ దారిలోకి తెచ్చుకొని హడావుడిగా పర్మిషన్లు తెచ్చుకోవడం సాధారణమైపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో గత సంవత్సరం అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల పరీక్ష ఫీజును కట్టుకోవద్దని బోర్డు కఠిన నిర్ణయం తీసుకోవడంతో గత సంవత్సరం ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు కోర్టును ఆశ్రయించి పరీక్ష ఫీజు కట్టుకునేందుకు అనుమతులు తెచ్చుకున్నాయి.

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

విద్యార్థుల భవితవ్యాన్ని దృష్టిలో పెట్టుకొని అనుమతులను ఇవ్వాలని వచ్చే సంవత్సరంలోగా ఇంటర్ బోర్డు నియమ నిబంధనల ప్రకారం కళాశాలల భవనాలను ఏర్పాటు చేసుకుంటామని కోర్టుకు అఫిడవిట్ సమర్పించడంతో కోర్టు గత సంవత్సరం అనుమతులు లేని కళాశాలలకు పరీక్ష ఫీజు కట్టుకునేందుకు అనుమతి ఇచ్చింది. ఇంత జరిగినా ఈ సంవత్సరం కూడా ప్రైవేట్ కళాశాలలు నిబంధనల ప్రకారం తమ కళాశాలలను ఏర్పాటు చేసుకోకుండా ఎలాంటి జంకు బొంకు లేకుండా విచ్చలవిడిగా అడ్మిషన్లను ఇచ్చాయి. అయితే మిగతా 2లో..

# యాదాద్రి మెడికల్ కాలేజీలో ఆరోగ్య దినోత్సవం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- వీడియో కాన్ఫరెన్స్
- రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి
- సంవత్సర కాలం పూర్తి
- చేసుకున్న సందర్భంగా ప్రజా
- పాలన ప్రజా
- విజయోత్సవాలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- వర్చువల్
- విధానం ద్వారా జ్యోతి
- ప్రజ్వలన చేశారు
- 7774 పోస్టుల భర్తీ
- ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య
- భువనగిరి ఎమ్మెల్యే కుంభం
- అనిల్ కుమార్ రెడ్డి
- జిల్లా కలెక్టర్
- హనుమంతరావు
- డిసిపి రాజేష్ చంద్ర కాలేజ్
- ప్రిన్సిపల్ రమేష్ రెడ్డి



యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 02 (ప్రజాజ్యోతి)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా ఆరోగ్య దినోత్సవం లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా లో ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ, పారా మెడికల్ కాలేజీ ని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి వం-ర్చువల్ విధానం ద్వారా మిగతా 2లో..

# మోడి విధానాలు దేశానికి ముప్పు




- ప్రజలకు పేదరికం... కార్పోరేట్లకు కోట్ల ఆదాయం
- అగ్రిస్టాక్‌తో రైతులు కూలీలుగా మారే అవకాశం
- ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానం ద్వారా స్థానిక సంస్థలు నిర్వీర్యం
- జాతీయ పార్టీలు కనుమరుగై,లౌకికవాదం, సామ్యవాదం, ఫెడరలిజం ఖూనీ అవుతుంది
- పోరాటాలతోనే ప్రభుత్వాలకు బుద్ధి
- సిపిఎం బహిరంగ సభలో
- రాఘవులు

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

ప్రధాని మోడి విధానాల వల్ల భవిష్యత్తులో దేశానికి ముప్పు వాటిల్లుతుందని సీపీఎం పోలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ.రాఘవులు అన్నారు.సీపీఎం నల్లగొండ జిల్లా 21వ మహాసభల సందర్భంగా సోమవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో వేలాది మందితో మహా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఎన్ఎస్పీ క్యాంపులో జరిగిన మహా ప్రదర్శనలో కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మీలతో కలిసి బహిరంగసభలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఉద్యమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకొస్తామన్నారు. మిగతా 3లో..

# జీవితాలతో చెలగాటమా..?

మొదటిపేజీ తరువాయి..

ఈ సంవత్సరం ఇంటర్ బోర్డు మాత్రం ఎట్టి పరిస్థితుల్లో అనుమతులు లేని కళాశాలల విద్యార్థుల పరీక్ష ఫీజులు కట్టుకునేందుకు అనుమతి ఇవ్వవద్దని ఖచ్చితమైన నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. దీంతో తమ పరిస్థితి ఏమిటో తెలియక అనుమతులు లేని కళాశాలలో అడ్మిషన్లు పొందిన విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఇంత జరుగుతున్నా ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు మాత్రం ప్రతి సంవత్సరం ఇది జరిగే తంతేనని విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందవద్దని మొండి మాటలు చెబుతూ వస్తున్నాయి. కళాశాలలకు అనుమతులు లేకుండా నడుస్తున్న జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాత్రం చోద్యం చూస్తున్నారని, జిల్లాలో ఏ కళాశాలను సరిగా తనిఖీ చేసిన దాఖలాలు లేవని, ఒకవేళ తనిఖీ చేసిన తూతూ మంత్రంగా అతనికి చేస్తున్నారని పలు విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ప్రతి సంవత్సరం ఇదే తంతు కొనసాగుతున్న ఇంటర్మీడియట్ అధికారి పట్టింపు కరువైందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల భవితవ్యాన్ని ప్రశ్నార్థకంగా మార్చే హక్కు వారికి ఎవరు ఇచ్చారు అంటూ మండిపడుతున్నారు.

### కళాశాలల కు అనుమతులు రాకపోవడానికి కారణాలు ఇవి...

ఇంటర్ బోర్డు నిబంధనల ప్రకారం కళాశాలల భవనాలు లేకపోవడంతో బోర్డు వాటికి అనుమతులు ఇవ్వడం లేదు. జిల్లాలో ఏడు ప్రైవేట్ కళాశాలలు అనుమతులు లేకుండా అడ్మిషన్లు నిర్వహించాయి. షాపింగ్ కాంప్లెక్స్ లు, ఫంక్షన్ హాల్స్ మధ్య కళాశాలల భవనాలు ఉండడం, ప్లే గ్రౌండ్ లేకపోవడం, బిల్డింగ్ అనుమతులు లేకుండా భవనాలను నిర్మించడం, ఫైర్ సేఫ్టీ తదితర అనుమతులు లేకుండా కళాశాలలు నడుస్తుండడంతో జిల్లా ఇంటర్ ఇడియట్ బోర్డు అధికారి వీటికి అనుమతులు ఇవ్వడం లేదు.

జిల్లాలో 1266 మంది విద్యార్థుల భవితవ్యం ప్రశ్నార్థకం...
నల్లగొండ జిల్లాలో అనుమతి లేకుండా ఏడు ప్రైవేటు జూనియర్, ఒకేషనల్ కళాశాలలు నడుస్తున్నాయి. వీటిలో 1266 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. వీటిలో అత్యధికంగా దేవరకొండ నియోజకవర్గంలోనే ఐదు కళాశాలలు ఉండడం గమనార్హం.

## అనుమతులు లేని కళాశాలలో ఇవే..

నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎస్వీ ఒకేషనల్ జూనియర్ కళాశాల. ఇందులో 202 మంది విద్యార్థులు చదువుతున్నారు.
చిట్యాల మండల కేంద్రంలోని సరస్వతి జూనియర్ కళాశాల, ఈ కళాశాలలో ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ లో కలిపి 165 మంది విద్యార్థులు చదువుతున్నారు.
దేవరకొండ పట్టణంలోని గాయత్రి జూనియర్ కళాశాల, ఇందులో 341 మంది విద్యార్థులు చదువుతున్నారు.
కొండమల్లేపల్లి పట్టణంలోని సాయి ప్రకర్ష ఒకేషనల్ జూనియర్ కాలేజ్. ఇందులో 150 మంది విద్యార్థులు చదువుతున్నారు.
దేవరకొండ పట్టణంలోని భవిత జూనియర్ కళాశాల. ఇందులో 186 మంది విద్యార్థులు చదువుతున్నారు.
దేవరకొండ పట్టణంలోని శ్రీ సత్యసాయి జూనియర్ కళాశాల. ఇందులో 157 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందారు.
మాల్ పట్టణంలోని డాక్టర్ వివేకానంద ఒకేషనల్ జూనియర్ కళాశాల. ఇందులో 65 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ప్రభుత్వం ఈ కళాశాలలకు అనుమతి ఇవ్వకపోతే ఈ విద్యార్థుల భవితవ్యం అగమ్య గోచరంగా మారుతుంది.

## చర్యలు ఏవి? ..


జిల్లా ఇంటర్మీడియట్ అధికారి తీరు పై ఉన్నత స్థాయి అధికారులకు విద్యార్థి సంఘ నాయకులు అనేకమార్లు ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోలేదని వారు ఆరోపిస్తున్నారు. డిఐఈఓ తన సొంత కారును వాడుకొని బిల్లులు పెట్టుకొని (వాడకపోయినా) డ్రా చేసుకున్న విషయంపై పలుమార్లు సహా కార్యకర్తలు ఎంతోమంది సమాచారం పొంది ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఆ విషయం పై కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. గతంలో దేవరకొండలో జరిగిన ఓపెన్ ఇంటర్ పరీక్షలకు సంబంధించి ఇద్దరు ఉపాధ్యాయుల మధ్య లావాదేవీల విషయంపై పోట్లాట జరిగితే దానిపై కూడా ఎలాంటి చర్యలు నేటికి తీసుకోలేదు. విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న ఇలాంటి జిల్లా అధికారిపై ఉన్నత స్థాయి అధికారులు ఇకనైనా కఠినమైన చర్యలు తీసుకుంటారేమో వేచి చూద్దాం

**(ఈ కథనాలకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో మీ ముందుకు)**

### అన్నిచోట్ల ఇదే పరిస్థితి ఉంది..
### దశ్రు నాయక్ (జిల్లా ఇంటర్మీడియట్ అధికారి)

రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అనుమతులు లేని కళాశాలలు కొనసాగుతున్నాయి. అంతట ఇదే పరిస్థితి ఉంది. పర్మిషన్ ఇస్తారా లేదా అనేది ఇంకా ఫైనలైజ్ కాలేదు. ఏది ఏమైనా విద్యార్థికి మాత్రం నష్టం ఉండదు. ప్రతి సంవత్సరం ఇదే ప్రాబ్లం ఉంటుంది. దేవరకొండ విషయంలో ఉపాధ్యాయుల మధ్య జరిగిన గొడవకు సంబంధించి కమిషనర్ కు రిపోర్ట్ పంపాము. ఎంక్వయిరీ కి వస్తారు. ఎంక్వయిరీ అయిపోయిన తర్వాత చర్యలు ఉంటాయి.

# యాదాద్రి మెడికల్ కాలేజీలో ఆరోగ్య దినోత్సవం



మొదటిపేజీ తరువాయి..

జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. యాదాద్రి భువనగిరి పట్టణంలోని పగిడిపల్లి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు, డి సి పి రాజేష్ చంద్ర, కాలేజీ ప్రిన్సిపాల్ రమేష్ రెడ్డి తో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ అద్భుతమైన కార్యక్రమం పేదవారికి మేలు చేసే విధంగా చిత్త శుద్ధితో ముఖ్యమంత్రి మెడికల్ కళాశాలలు మంజూరు చేశారని, వైద్యం కోసం ఇట్లాంటి గొప్ప కార్యక్రమాలు ప్రజలకు ఆరోగ్యమైన చికిత్స పొందేలా సహాయం అవుతుందని అన్నారు. ఇది చాలా గొప్పమైనదని సంతోషకరమైన విషయమని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచిగా చదువుకోవాలని నర్సింగ్ విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా నర్సింగ్ లో జాయిన్ అయిన 60 మంది విద్యార్థులకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య మాట్లడుతూ ఆరోగ్య శాఖలో 7,774 పోస్టులు భర్తీ చేశారన్నారు. ప్రజాపాలన దినోత్సవం వేడుకల్లో మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య ఉత్సవాలను చేపట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 28 పారమెడికల్ కాలేజీలు, 16 నర్సింగ్ కాలేజీలు, 32 ట్రాన్స్ జెండర్ క్లినిక్ లు ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారన్నారు.





అనారోగ్యంతో ఎవరు అప్పుల పాలు కావద్దని ప్రభుత్వం అందించే వైద్యం పై నమ్మకం పెంచడం ప్రభుత్వ లక్ష్యంమన్నారు. పేద వారికోసం 10లక్షలు ఆరోగ్యశ్రీ ని పెంచారు. యాదాద్రి మెడికల్ కాలేజీలో 50 సీట్లు నర్సింగ్ కాలేజీకి 60 సీట్లు కేటాయించడం జరిగిందన్నారు.
కార్యక్రమం అనంతరం విద్యార్థులతో కలిసి అభ్యర్థులు జ్యోతి వెలిగించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో భువనగిరి మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, భువనగిరి మున్సిపల్ కమీషనర్ రామానుజ రెడ్డి జిల్లా వైద్య అధికారి మనోహర్, ఫ్యాకల్టీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు నర్సింగ్ విద్యార్థులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇది రైతు పక్షపాత ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..

రహదారుల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా కోదాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సన్న ధాన్యం పండించిన రైతులకు రూ.500 అందజేస్తున్నది దేశవ్యాప్తంగా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వమేనని మంత్రి అన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 9.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, రూ.471.31 కోట్ల బోనస్ రైతులకు చెల్లించామని ఆయన అన్నారు. అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపే రాష్ట్రంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదని ఆయన అన్నారు. గత ప్రభుత్వం తమ పదేళ్ల పాలనా కాలంలో ఒక్క డీఎస్సీ నిర్వహించలేదని మంత్రి ఎద్దేవా చేశారు. ఈ నెల 4న పెద్దపల్లిలో నిర్వహించనున్న సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో నాలుగు వేల ప్రభుత్వ ఉద్యోగాల నియామక పత్రాలు అందజేయనున్నట్లు ఉత్తమ్ తెలిపారు. దేశంలోనే మొదటిసారిగా పారిశ్రామిక ఆధారిత వృత్తి నైపుణ్య కేంద్రాన్ని నెలకొల్పనున్నామని, దాంతో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి తరలివస్తున్నారని ఆయన అన్నారు. మూసీ నది పునరుజ్జీవం, ఆక్రమణలకు గురైన చెరువులు, కుంటల పునరుద్ధరణ, హైదరాబాద్ లో నిర్మించనున్న క్రీడా విశ్వవిద్యాలయం, గృహ జ్యోతి, మహాలక్ష్మి, సబ్సిడీ వంటగ్యాస్ తదితర అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి ఉత్తమ్ ఈ సందర్భంగా ఉటంకించారు. ఎస్సీ వర్గీకరణకు సుప్రీం కోర్టు ఆదేశానుసారం ఏకసభ్య కమిషన్ నియమించామని, సామాజిక న్యాయ సాధనలో భాగంగా రాష్ట్రంలో కుల గణన చేపట్టామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, పాల్గొన్నారు.

# మైనారిటీ షాదీఖానా కు వెంటనే మరమ్మత్తులు చేయాలని ఆదేశించిన ఎమ్మెల్యే

భువనగిరి, డిసెంబర్ 2(ప్రజాజ్యోతి)

భువనగిరి పట్టణం లోని హైదరాబాద్ చౌరస్తా వద్ద ఉన్న ముస్లిం, మైనార్టీ షాది ఖానా ను, మైనారిటీ నాయకులతో కలిసి సందర్శించిన భువనగిరి నియోజకవర్గం, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్బంగా మైనారిటీ నాయకులు ఎమ్మెల్యే కు వినతి పత్రం, అందజేసి మాట్లాడుతూ, 30సంవత్సరాల క్రితం నిర్మించిన మాధవ రెడ్డి నిర్మించిన షాదీ షాదీఖానా ఇప్పుడు శిధిలవస్తకు చేరుకుందని 10, సంవత్సరాలు బి, ఆర్, ఎస్, పార్టీ అధికారం లో ఉన్న ఎటువంటి పనులు చేయలేదని ఎమ్మెల్యే కు వివరించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే, వెంటనే స్పందించి, షాదీ ఖానాను, అన్ని రకాలుగా పరిశీలించి వెంటనే, మ-రమ్మతులు చేయిస్తానని చెప్పడం జరిగింది. అలాగే శాశ్వతంగా 2ఎకరాలు వక్ఫ్ బోర్డు స్థలం ఎక్కడ ఉందొ తనకు తెలియజేయాలనీ వక్ఫ్ బోర్డు స్థలం లొ, పెద్ద ఎత్తున షాదీఖానా నిర్మాణం చేయించి, ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో షాదీఖానా చైర్మన్ ఏజాస్, గ్రంధాలయం చైర్మన్, అవేస్ చిస్తీ, పీసీసీ కార్యదర్శి, పోత్నాక్ ప్రమోద్ కుమార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి, ఎండీ మజహర్, షాదీ ఖానా సభ్యులు అహెమద్, హాఫీజ్, అఫ్రోజ్ మజీద్, మాజీ చైర్మన్ ముల్తాని, సలావొద్దీన్, తదితరులు పాల్గొన్నారు.





# అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

నడిగూడెం, డిసెంబర్ 2, ప్రజా జ్యోతి:

నడిగూడెం మండలంలోని కాగిత రామచంద్రపురం నుండి బరాఖత్ గూడెం వరకు 20 కోట్ల రూపాయలతో 9.5 కిలోమీటర్ల మేర చేపట్టే డబుల్ రోడ్డు నిర్మాణ, నడిగూడెం నుండి శాంతినగర్ వరకు 25 నిధులతో 12.20 మేర నిర్మించిడబుల్ రోడ్డు తెల్లబెల్లి నుండి ఆకు పాముల వరకు 16 కోట్ల రూపాయలతో 7.50 కిలోమీటర్ల మేర చేపట్టే డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్దే ప్రధాన ఏజెండగా రాష్ట్ర ప్రభుత్వం పని చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, ఆర్డీవో సూర్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి, ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు..



## రాష్ట్ర ఖో -ఖో జట్టు కెప్టెన్ వైశాలి ని సన్మానించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, డిసెంబర్ 02,( ప్రజాజ్యోతి ): దామచర్ల మండల కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ఖో -ఖో జట్టు కెప్టెన్ నూకల వైశాలి ని సోమవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) తన క్యాంపు కార్యాలయంలో అభినందించి, సన్మానించారు.గత నెల 24 నుండి 29 వరకు ఉత్తరప్రదేశ్ లోని అలీఘడ్ లో జరిగిన జాతీయ క్రీడల్లో రాష్ట్ర జట్టుకి కెప్టెన్ గా ఉ



త్తమ ప్రతిభ కనబరిచిన వైశాలి తమ నియోజకవర్గానికి చెందిన బాలిక కావటం గర్వకారణం అన్నారు. మరింత ప్రతిభతో ముందు ముందు జాతీయస్థాయి క్రీడాకారిణిగా ఎదగాలని ఆకాంక్షించారు. చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తున్న వారికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. వైశాలి తండ్రి జిల్లా ఖో -ఖో కోచ్ నాగేశ్వరరావు ను కూడా ఈ సందర్భంగా అభినందించారు. మరింత మంది ప్రతిభగల క్రీడాకారులను తయారు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నరసింహారెడ్డి ఉన్నారు.

## బయో డీజిల్ కంపెనీ దుర్వాసన అరికట్టాలి

**ప్రజల ప్రాణాలను రక్షించాలి**

**కంపెనీ యాజమాన్యానికి వినతి పత్రం ఇచ్చిన సిపిఐ నేతలు**

సంస్థాన్ నారాయణపురం,
డిసెంబర్ 02, (ప్రజాజ్యోతి) : సదరన్ ఆన్లైన్ బయో డీజిల్ కంపెనీ వెదజల్లుతున్న దుర్వాసనను అరికట్టాలని సిపిఐ పార్టీ నేతలు కంపెనీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ



పార్టీ ఆధ్వర్యంలో కంపెనీ యాజమాన్యానికి వినతి పత్రం అందజేశారు. గత సంవత్సరం కాలంగా బయో డీజిల్ కంపెనీ నుంచి తీవ్రమైన దుర్వాసన వస్తుందన్నారు. గ్రామానికి అతి దగ్గరలో కంపెనీ ఉండడం వల్ల దుర్వాసన బూడిద తో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆరోగ్యపరంగా జ్వరాలు, దగ్గు, ఉబ్బసం వంటి పలు రకాల రోగాల బారిన ప్రజలు పడుతున్నారన్నారు. వెంటనే కంపెనీ నుంచి వచ్చే దుర్వాసనను అరికట్టాలని, బూడిద వెదజల్లకుండా చూడాలని, భూగర్భ జలాలు కలుషితం కాకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య యాదవ్, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, పట్టణ కార్యదర్శి చిలివేరు అంజయ్య, జిల్లా కమిటీ సభ్యుడు కలకొండ సంజీవ, నాయకులు వీరమల్ల యాదయ్య, పల్లె మల్లారెడ్డి, సురపల్లి జనార్ధన్, గడ్డం యాదగిరి, సింగపంగా రమేష్, వీరమల్ల యాదగిరి, మోగదాల సత్తయ్య, ఎమ్మార్పీఎస్ నాయకుడు వలిగొండ యాదయ్య, బీసీ సంఘం నాయకుడు సముద్రం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మోడి విధానాలు దేశానికి ముప్పు

మొదటిపేజీ తరువాయి..

దేశ సంపదను కొల్లగొట్టి పది మంది కార్పోరేట్లకు కోట్లాదిరూపాయలను అప్పనంగా అప్పజెప్తున్నాడని, ప్రజలకు మాత్రం పేదరికం వచ్చేలా విధానాలను అనుసరిస్తున్నారని ధ్వజమెత్తారు. రైతు చట్టాలను రద్దు పన్నారని ధ్వజమెత్తారు.



గతంలో ఢిల్లీలో రైతులు ఉద్యమం చేపట్టగా మోడి వెనక్కి తగ్గారని, ఆ సమయంలో ఇచ్చినహామీలను అమలు చేసేందుకు మరోమారు రైతులు ఢిల్లీ బాట పడుతున్నారని చెప్పారు. రైతులకు కనీసం గిట్టుబాటు ధర చట్టం తేవాలని, సంక్షోభం నుంచి వ్యవసాయాన్ని కాపాడాలని, ఢిల్లీ ఆందోళనలో అమ–రులైన రైతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, ఆ సమయంలో రైతులపై పెట్టిన అక్రమకేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మోడి విధానాల వల్ల రైతులు దివాలా తీస్తున్నారని, అప్పులు,ఆత్మహత్యలు పెరిగి గ్రామాలను వదిలి పట్టణాలకు వలస వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల కష్టార్జితంతోనే అంబాని తన కొడుకు పెళ్లికి రూ.4వేల కోట్లు ఖర్చు పెట్టాడని విమర్శించారు. విద్యుత్ భారాలను పేదలపై మోపేందుకు గతంలో అదాని తెలంగాణాకురూ.2029కోట్లు, ఆంధ్రాకు రూ.1750కోట్లు లంచంగా ఇచ్చాడని ఆరోపించారు. రూ.2 యూనిట్‌కు దొరికేవిద్యుత్ రూ.2.49 పెట్టి జగన్ ఒప్పందంచేసుకన్నాడని, అందుకే ఆ ఒప్పందం చేసుకున్నాడని ఆరోపించారు. దేశంలో ఏ ఒక్క రాజకీయ పార్టీ నిజాయితీగా లేదని, సీపీఎం పార్టీ మాత్రమే పేదల కోసం నిజాయితీగా పనిచేస్తుందన్నారు. రాబోయే కాలంలో మోడి ప్రభుత్వం భూములను కార్పోరేట్‌శక్తులకు అప్పజెప్పేందుకు అగ్రిస్టాట్ పథకాన్ని తీసుకొచ్చేందుకు యత్నిస్తున్నాడని, దీని ద్వారా రైతు ఐడీ కార్డుతో భూమికి అనుసంధానం చేసి కంప్యూటీకరణ చేసి కొనుగోలు, అమ్మకాలు సులువుగా జరిగేందుకు వెసులుబాటు కల్పిస్తున్నారని అన్నారు. దానివల్లబలహీనమైన రైతులకు ఆశచూపి ఆ భూములను లాక్కొనే ప్రయత్నం చేస్తున్నాడని, దీంతో భవిష్యత్తులో రైతులు కూలీలుగా మారే ప్రయత్నం చేస్తుందన్నారు.రాష్ట్రాలకు హక్కులు లేకుండా మోడి కొత్త చట్టాలు





తీసుకొస్తున్నారని, దాని ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు మున్సిపాలిటిలుగా మారే ప్రమాదం ఉందన్నారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానం ద్వారా స్థానిక సంస్థలు నిర్వీర్యం కావడంతోపాటు ప్రాంతీయ పార్టీలు కనుమరగవుతాయని గుర్తు చేశారు. ఆ సమయంలో లౌకికవాదం, సామ్యవాదం, ఫెడరలిజం ఖూనీ అవుతుందన్నారు. వాటిని రక్షించుకునేందుకు సీపీఎం ప్రజా పోరాటాలు నిర్వహించేందుకు సిద్ధమవుతుందన్నారు. ప్రజలు తిరగబడితే ప్రభుత్వాల మనుగడ కష్టమని, ఇటీవల శ్రీలంక, నేపాల్‌లో జరిగినపరిణామాలే ఉదాహరణ అన్నారు. లగచర్లలోఫార్మాకంపెనీ రద్దు కమ్యూనిస్టులు ముందుండిపోరాడడం వల్లనే సాధ్యమైందని గుర్తు చేశారు. ప్రజా ఉద్యమాలు నిర్వహించి బలమైన శక్తిగా ఎదుగుతామని,ఎర్రజెండాకు పూర్వ వైభవం తేవాలని పిలుపునిచ్చారు.సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డిఅధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేష్, సయ్యద్ హాసం, కందాల ప్రమీల, ప్రభావతి, నాగార్జున, లక్ష్మీనారాయణ, కూన్‌రెడ్డి నాగిరెడ్డి, బండా శ్రీశైలం, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక..

దేవరకొండ, డిసెంబర్ 02(ప్రజా జ్యోతి ) పట్టణ పరిధిలోని 13వ వార్డు కౌన్సిలర్ పులిజాల లక్ష్మీ శ్రీనివాస్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్



అభివృద్ధి బాటలో నడిచేందుకు బీజేపీ పార్టీని విడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ లక్ష్మీ,బీజేపీ కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు,బీజేపీ యువ నాయకులు ఆదిత్య కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం వార్డు కౌన్సిలర్ ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు.ప్రజా పాలన అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు.రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ అందరికి సంక్షేమ పథకాలను అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.
రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్



నాయిని జమున మాధవ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పట్టణ మాజీ సర్పంచ్ వేంకటేశ్వర్లు,రాష్ట్ర నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యూనుస్, కౌన్సిలర్లు, పున్నబోయినా భూదేవి సైదులు,మురళీ,థౌఫిక్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రఘు రాములు , గౌరీ శంకర్,యువ నాయకులు బాబు రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలి

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు

యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 02
(ప్రజాజ్యోతి)జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 64 దరఖాస్తులను స్వీకరించారు. అందులో రెవిన్యూ శాఖ 39, జిల్లా పంచాయతీ శాఖ 10, శిశు సంక్షేమ శాఖ 5, విద్యాశాఖ 2, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ 2 , ఇఇ ఇరిగేషన్,, వైద్య ఆరోగ్య మున్సిపాలిటీ, దేవాదాయ శాఖ, ఫుడ్ ఇన్స్పెక్టర్, పోలీస్ నుండి ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్,జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి శోభారాణి, కలెక్టరేట్ పరిపాలనాధికారి జగన్మోహన్ ప్రసాద్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ఓపెన్ ఐస్ సొసైటీ ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

హుజూర్ నగర్, డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి): పట్టణంలోని వివిధ ప్రాంతాలలో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబాలకు ఓపెన్ఐస్ సొసైటీ ఆధ్వర్యంలో సభ్యులు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఓపెన్ ఐస్ సొసైటీ ప్రధాన కార్యదర్శి సులువ శ్రీను మాట్లాడుతూ పేదలకు సాయం చేయడంలోనే నిజమైన





సంతోషం ఉంటుందన్నారు. దుప్పట్లు పంపిణీ సహకరించిన జాకీర్ హుస్సేన్,పల్నాటి కృష్ణారెడ్డి, గద్దదాసు నరేష్ లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి ఒక్కరు తమకు చేతనైనసాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు సులువ చంద్రశేఖర్, పిల్లి శివశంకర్ , రామిశెట్టి శ్రీనివాస్, వల్లపు దాసు కృష్ణ,రాం. సంపత్ కుమార్ , దగ్గుబాటి రమేష్, పట్టేటి శ్రీకాంత్, చింతకాయల రాంబాబు , ఏషాల రవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందజేయాలి

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి,డిసెంబర్ 2 (ప్రజాజ్యోతి)
భువనగిరి పట్టణం లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల,



హాస్టల్ ను ఆర్డీవో తో కలిసి భువనగిరి నియోజకవర్గం,ఎమ్మెల్యే కుంభం,అనిల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ,మీరు మంచి విద్యను, నేర్చుకొని మీ తల్లి తండ్రులు, గర్వపడే విధంగా అభివృద్ధి చెందాలని పెద్ద ఉద్యోగాల్లో స్థిర పడాలని కోరారు.అదే విధంగా హాస్టల్ లో టాయిలెట్స్ ను వంట, గదిని సందర్శించి భోజనం, ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విధార్థులు స్పందిస్తూ,చాలా భాగుందని తెలిపారు.విద్యార్థులతో కలిసి భోజనం చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభంమాట్లాడుతూ గత ప్రభుత్వం,కంటే కాంగ్రెస్, ప్రభుత్వంలో సీయం రేవంత్ రెడ్డి,విద్యార్థుల కు నాణ్యమైన భోజనం అందిస్తున్నారని అన్నారు.అలాగే విద్యార్థులకు ఎలాంటి సమస్యలు,ఉన్నా నేరుగా,వచ్చి తనకు తెలియ జేయాలనీ తన ఫోన్ నెంబర్ కూడ విద్యార్థుల కు ఇవ్వడం జరిగిందని అన్నారు.



# రాష్ట్రంలో గురుకుల విద్యావ్యవస్థ కుప్పకూలింది...

**-కేసీఆర్ హయాంలో గురుకుల విద్యావ్యవస్థ ఆదర్శంగా నిలిచింది..**

**గురుకుల పాఠశాల, మైనార్టీ బాలుర గురుకులను, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శన బిఆర్ఎస్వీ నాయకులు..**

దేవరకొండ, డిసెంబర్ 02(ప్రజా జ్యోతి ) గురుకుల, పాఠశాల విద్యను ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టడం జరిగిందని బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు స్వామి యాదవ్,వేముల రాజు లు



అన్నారు.సోమవారం గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా కొండబీమనపల్లి బీసీ బాలుర గురుకుల పాఠశాల, మైనార్టీ బాలుర గురుకులను, దేవరకొండ పట్టణంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను బిఆర్ఎస్వీ ఆధ్వర్యం సందర్శించం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....11 నెలల్లో 52 మంది విద్యార్థుల మరణించడం జరిగింది అని తెలిపారు.పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో విద్యార్థులను పొట్టన బెట్టుకుంటున్న ముఖ్యమంత్రి అని అన్నారు.విద్యార్థులు చనిపోతున్నా ఒక్క సమీక్ష కూడా నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదు అని అన్నారు.శీతాకాలం ప్రారంభం అయిన నేటికీ విద్యార్థులకు అందించని దుపట్లు అని తక్షణమే అందించాలని కోరారు.రాష్ట్రంలో 934 మంది విద్యార్థులు ఫుడ్ పాయి-జన్ కు గురి అయ్యారు అని తెలిపారు.సంవత్సరం నుండి తెలంగాణలో విద్యా, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రులు లేరు అని అన్నారు.రాష్ట్రంలో గురుకుల విద్యావ్యవస్థ కుప్పకూలింది అని అన్నారు.కేసీఆర్ హయాంలో



గురుకుల విద్యావ్యవస్థ ఆదర్శంగా నిలిచింది అని గుర్తు చేశారు.రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ధ్వంసం అయింది అని తెలిపారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గురుకులాల వ్యవస్థను నీరు గారుస్తున్నారు అని అన్నారు. గురుకులాల్లో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బీసీ విద్యార్థులు ఎక్కువగా చదువుతున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ,బిఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శులు బొమ్మనబోయిన నాగార్జున,కట్ట శ్రీను, మిథున్,బిఆర్ఎస్వీ దేవరకొండ మండల అధ్యక్షుడు పాత్లవత్ లక్ష్మణ్, యువజన విభాగం పట్టణ అధ్యక్షులు పొట్ట మధు,వింజమూరి వెంకటేష్, గుండాల వెంకట్, జమీర్ బాబా,శ్రీను నాయక్, అభి తదితరులు ఉన్నారు.

# ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

## చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతి కుమార్

ఆలేరు, డిసెంబర్ 2 (ప్రజాజ్యోతి): జనవరి 10న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న చేనేత పడుగు పేకల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతి కుమార్ పిలుపునిచ్చారు. చేనేత కార్మికుల అధ్యయన యాత్రలో భాగంగా సోమవారం రాష్ట్ర కమిటీ సభ్యులతో ఆలేరు పట్టణంలో పర్యటించారు. ఈ సందర్భంగా చిన్న రాజేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో చేనేత కార్మికులతో సమావేశమై చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు సంబంధించి అనుసంక్షేమ పథకాలను ఎత్తివేసిందని ఆరోపించారు. గతంలో రెండు వేల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించేవారని, ఇప్పుడు 200 కోట్లు మాత్రమే కేటాయిస్తున్నారని తెలిపారు. చేనేత కార్మికుల అభివృద్ధి కోసం వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. చేనేత వస్త్ర పరిశ్రమను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని, దీంతో చేనేత కార్మికులు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోసం సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. చేనేత పడుగు పేకల ఆత్మీయ సదస్సుకు అధిక సంఖ్యలో కార్మికులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ము నరహరి, రాష్ట్ర కమిటీ సభ్యుడు బోడ అంజనేయులు, పద్మశాలి పట్టణ అధ్యక్షుడు పాసికంటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చింతకింది మురళి, చేనేత కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు గట్టు రాజు, మెరుగు శ్రీధర్, పద్మశాలి



జిల్లా అధికార ప్రతినిధి గుజ్జ అశోక్, మెరుగు కృష్ణమూర్తి, చింతకింది పెంటయ్య, ఎలగందుల యాదగిరి, బేటి శ్రీనివాస్, ఆడెపు పురుషోత్తం, నారాయణ సిద్ధులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ గాలి కాలుష్య దినోత్సవం

**-విద్యార్థులచే పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ -అంగన్వాడి కేంద్రాలను సందర్శించిన మండల వైద్యాధికారి**

నాంపల్లి, డిసెంబర్,02(ప్రజా జ్యోతి): ఆహారంలో ఎలాంటి కల్తీ జరగకుండా చూడాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి లేనియెడల అంగన్వాడి కేంద్రాలపై చర్యలు తీసుకుంటామన్నామని నాంపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ తరుణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని పెద్దాపురం పాఠశాలలో ఘనంగా జాతీయ గాలి కాలుష్య దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెద్దాపురం పాఠశాలలో నిర్వహించిన తనిఖీల్లో మండల వైద్యాధికారి డాక్టర్ తరుణ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు కాలుష్య నివారణకు తీసుకోవలసిన తగిన జాగ్రత్తలు వైద్యాధికారి వివరించారు. విద్యార్థులతో పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా వంట గదులు, పాత్రలను తనిఖీ చేసారు. ఈ నేపథ్యంలో ఆహారంలో ఎలాంటి కల్తీ జరగకుండా చూడాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, లేనిచో అంగన్వాడీ కేంద్రాలపై చర్యలు తీసుకోబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ ఏకనాథం, అంజలి, ఎమ్మెల్యే హెచ్ పి ఎస్ కళ్యాణి, దువ్వ నవీన్, ప్రణయ్, సంతోష, ప్రశాంతి, తస్లీమా,హెల్త్ అసిస్టెంట్స్ శ్రీనివాస్,ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మంగళవారం, 03 డిసెంబర్ 2024

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

సంస్థాన్ నారాయణపురం,
(మునుగోడు) డిసెంబర్ 02, (ప్రజాజ్యోతి) : మునుగోడు మండలం కొరటికల్ గ్రామంలో ఓర్సు సురేష్ కు 39,000, ఓరుగంటి యాదయ్యకు 24 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం కాంగ్రెస్ నేతలు పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు భీమనపల్లి



సైదులు ఆధ్వర్యంలో ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య పరంగా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేసి అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మందుల బీరప్ప, దండు లింగస్వామి, మందుల అంజయ్య, ఆరే కంటి పాపయ్య, వల్లూరి యాదయ్య, బొల్లం యాదగిరి, ఎల్లంకి రమేష్, కూరేళ్ల యాదగిరి, నగేష్, అద్దంకి రామలింగం, బొడ్డుపల్లి వెంకన్న, నరసింహ, సైదులు, రామారావు, ధనుంజయ, ప్రవీణ్, రమేష్, బిక్షం, సిపిఐ నాయకులు దయాకర్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 4న బేస్ బాల్ సెలక్షన్

చింతలపాలెం డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి) : చింతలపాలెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో డిసెంబర్ 4న బేస్ బాల్ సెలక్షన్ నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పి. సంపత్, ఉస్మాన్ షేక్ ఒక ప్రకటన లో తెలిపారు. డిసెంబర్ 7 నుండి 9 వరకు జగిత్యాల జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ బేస్ బాల్ మహిళల క్రీడ పోటీలకు, అదే విధంగా డిసెంబర్ 13 నుండి 15 వరకు మహబూబాబాద్ జిల్లా లో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ బేస్ బాల్ మెన్ క్రీడా పోటీలకు సూర్యాపేట జిల్లా పురుష, మహిళ జట్లను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు ఎంపిక శిబిరానికి డిసెంబర్ 4న ఉదయం 10 గంటల లోపు హాజరుకావాలని సూచించారు.

## ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు చెప్పిన బల్ల యాదేశ



రాజాపేట డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి)
రైతు రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించి రైతుల కుటుంబాల్లో సంతోషం నెలకొల్పినందుకు యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బల్ల యాదేశ్ నేత సోమవారం ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి నివాస గృహంలో నేరుగా కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా శుభాకాంక్షలు చెప్పారు.

### పాడి రైతు కుటుంబానికి మదర్ డైరీ 10వేల ఆర్థిక సాయం

రాజాపేట, డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి)
రాజాపేట మండలంలోని నర్సాపురం గ్రామానికి చెందిన నర్సాపురం పాలసొసైటీకి చెందిన పాడి రైతు పేరాల గణేష్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాగా సోమవారం రాజపేట ఎం. సి. సి. చైర్మన్ మాధవరపు శేఖర్ మదర్ డైరీ నుంచి మంజూరైన పదివేల రూపాయల నగదును గణేష్ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు, పాడి రైతులు ఎమ్మ ఎల్లయ్య, దుబ్బాసి అంబేద్కర్, యల్మ రామచంద్రన్, గద్దశేఖర్, పేరాల వెంకటేశం, ఎల్లంల సంజీవరెడ్డి, ఎమ్మా భాస్కర్, లక్ష్మణ్, శ్రీను డైరీ సూపర్వైజర్ డి. రాములు, సిబ్బంది లింగాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీపతి బిక్షపతి నీ పరామర్శించిన డాక్టర్ నగేష్

ఆలేరు, డిసెంబర్ 2 (ప్రజాజ్యోతి): ఆలేరు మండలం గొలనుకొండ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు శ్రీపతి బిక్షపతి మాతృమూర్తి



అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కుడుదుల నగేష్ సంతాపం వ్యక్తం చేశారు.
సోమవారం శ్రీపతి బిక్షపతిని పరామర్శించినాయన బిక్షపతి తల్లి పార్థివ దేహానికి నివాళులర్పించారు. ఆయన వెంట గొలనుకొండ మాజీ ఎంపీటీసీ బాకీ ఆనంద్, రత్నాకర్ తదితరులు ఉన్నారు.

## అభివృద్ధికి కేరాఫ్ ఉత్తమ్ దంపతులు

కోట్ల రూపాయలు నిధులతో అభివృద్ధి పనులు

కోదాడ టౌన్, డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి):



రాష్ట్రవ్యాప్తంగా కోదాడను అభివృద్ధిలోనే మొదటి స్థానంలో నిలుపేందుకు మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి నిరంతరం కృషి చేస్తున్నారని మలిదశ ఉద్యమకారుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాయపూడి వెంకట నారాయణ అన్నారు. కోదాడ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి , పద్మావతి రెడ్డి గారి చిత్రపటానికి ఈ సందర్భంగా పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది ఏళ్లలో ధ్వంసమైన కోదాడను పునర్నిస్తున్న మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి దంపతులు చరిత్రలో నిలిచిపోతారని ఆయన అన్నారు సుమారు 400 కోట్ల రూపాయలతో కోదాడ నియోజకవర్గంలో వివిధ పనులకు మంత్రి దంపతులు శ్రీకారం చుట్టారని నియోజకవర్గం రాష్ట్రంలోనే రోల్ మోడల్ గా అవుతుందని అన్నారు.

## ప్రజలకు ఏమి చేశారని ప్రజా పాలన పండుగలు చేస్తున్నారు

ఆలేరు, డిసెంబర్ 2 (ప్రజాజ్యోతి): అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంలో ప్రజలకు ఏమి చేశారని ప్రజాపాలన పండుగలు జరుపుతున్నారని మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి



మహేందర్రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామ శివారులోని వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారిపై కనకదుర్గ చిల్ రెస్టారెంట్ ప్రారంభం చేసిన మహేందర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఆరు గ్యారెంటీ పథకాలను ఇస్తామని అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న సందర్భంగా ప్రజలకు ఏ పథకాలు అందజేశారో తెలపాలని అవ్వ అయ్యలకు 2000 నుండి 4000 రూపాయలు చేసినందుకా, రైతులకు పదివేల బదులు 15000 ఇచ్చినందుకా, రైతులు పండించిన ధాన్యానికి కింటాకు 500 బోనస్ ఏమైంది, స్కూల్ విద్యార్థినిలకు స్కూటీలు, రాష్ట్రంలో ఉన్న అక్క, చెల్లెళ్లకు 2500 సహాయము ఏమైందండీ ప్రశ్నించారు. అలవి కాని గంపెడు హామీలు ఇచ్చి గద్దెనెక్కి చిటికెడు పనులు చేయక, మాటలతో కాలం గడుపుతున్నారని, రానున్న స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీకి గట్టి జవాబు చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో ఆయన వెంట ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, నాయకులు కర్రే వెంకటయ్య, గడ్డమీది రవీందర్ గౌడ్, మొరిగాడి వెంకటేష్ గౌడ్, ఏసి రెడ్డి మహేందర్ రెడ్డి, గ్యాదపాక నాగరాజు, షకీలా శ్రీనివాస్ గౌడ్, పంతం కృష్ణ, బీసా కృష్ణంరాజు, పత్తి వెంకటేష్, మాడిశెట్టి హేమేందర్, రాజు నాయక్ తదితరులున్నారు.

## కల్లూరి ద్వారా నర్సిరెడ్డికి ఆర్థిక సాయం .

రాజాపేట, డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి)
రాజాపేట మండలంలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన రేకులపల్లి నర్సిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ కదలలేని స్థితిలో



ఉన్న కారణంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి 5వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మానసికంగా ధైర్యం అందించారు. టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజపేట మండలం టిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి,, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిలా భాస్కర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు బంగారు రెడ్డి, మాజీ సర్పంచ్ రేకులపల్లి మహిపాల్ రెడ్డి, కలకుంట్ల వైకుంఠం తదితరులున్నారు.

## రోశయ్య వర్ధంతి సభను విజయవంతం చేయండి

### పాల్గొంటున్న ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ఆర్యవైశ్య సంఘం నాయకులు

నల్లగొండ డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి)
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ గవర్నర్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత కొణిజేటి రోశయ్య మూడవ వర్ధంతి సభను ఆర్యవైశ్యులంతా పాల్గొని విజయవంతం చేయాలని ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఊరే లక్ష్మణ్, జిల్లా అధ్యక్షుడు తేలుకుంట్ల చంద్రశేఖర్ .మాజీ జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వరరావు లు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈనెల 4వ తేదీ ఉదయం 10 గంటలకు హైదరాబాదులోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ హాల్ నెంబర్ నాలుగు లో ఫెడరేషన్ ఆఫ్ ఆవు పాస్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ ఆధ్వర్యంలో రోశయ్య మూడవ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించి నివాళులర్పించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ,మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి ,పొన్నం ప్రభాకర్ ,శ్రీధర్ బాబు ,తోపాటు ఏపీ మంత్రి టీజీ భరత్ జిఎంఆర్ గ్రూప్ చైర్మన్ మల్లికార్జున రావు ఇంకా ఆర్యవైశ్య సంఘ%శీ% రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత తో పాటు అనేకమంది రాష్ట్ర నాయకులు వైశ్య సంఘం ప్రముఖులు పాల్గొననున్నట్లు తెలిపారు. దివంగత నేత రోశయ్య సమాజ సేవ లోనె తన జీవితమంతా పనిచేశారని రోషయ్య సేవలు ఒకసారి స్మరించుకుందామన్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆయన రాష్ట్ర ప్రజలకు ఎనలేని సేవలు చేశారని అన్నారు దివంగత ముఖ్యమంత్రి రోశయ్య ఆర్యవైశ్యుల జాతి రత్నమని ఆయన ను స్ఫూర్తిగా తీసుకొని పని చేయాలన్నారు.

## కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన వృద్ధురాలు

భయంతో వనికి పోతున్న గ్రామస్తులు

నడిగూడెం, డిసెంబర్, 02, ప్రజా జ్యోతి:



మండలంలోని కరివిరాల గ్రామంలో సోమవారం ఉదయం ఇంటి నుండి బయటకు వెళ్లిన వృద్ధురాలు పాతకొట్ల లచ్చమ్మ పై కుక్కలు దాడి చేశాయి. ఈ దాడిలో వృద్ధురాలికి తీవ్రంగా గాయాల పాలైంది. గ్రామంలో కుక్కలు స్వైర్య విహారం చేస్తున్నాయి. పిల్లలు పెద్దలు భయంతోవనికి పోతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## చేనేతలు ఎమ్మెల్సీ కవితకు రాట్నం బహుకరణ

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి): పోచంపల్లికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్సీ కవితను



హైదరాబాద్ లోని వాళ్ళ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి రాట్నం బహుకరించారు. ఈ సందర్భంగా చేనేతలు మాట్లాడుతూ శాసనమండలిలో చేనేత సమస్యలపై పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు చింతకింది కిరణ్, మంగళపల్లి శ్రీహరి కటికం శ్యామ్ సిద్దుల ప్రభాకర్ పాల్గొన్నారు.

## క్లాక్ టవర్ సెంటర్లో శక్తిపోల్ నిర్మాణానికి శంకుస్థాపన

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్గొండ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లో



ఎస్ డి ఎఫ్ నిధులు రూ.10 లక్షలతో ఏర్పాటు చేయనున్న శక్తి పోల్స్ కు మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్ ఐదు రోడ్ల కూడలిలో వెలుతురు సరిగ్గా లేకపోవడంతో పలువురు మంత్రి కోమటిరెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని పేర్కొన్నారు.మంత్రి ఆదేశాల మేరకు శక్తి పోల్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని, త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేగట్ట లింగస్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీపీసీసీ డెలిగేట్ లీడర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు

కోదాడ టౌన్, డిసెంబర్ 2 ( ప్రజా జ్యోతి): ఈరోజు కోదాడ పట్టణంలోని టీ పి సి సి డెలిగేట్ లీడర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల, ఇరిగేషన్ శాఖ మాత్యులు నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైయారు. ఆయన సమక్షంలో కేక్ కట్ చేసి లక్ష్మీనారాయణ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ లక్ష్మీనారాయణ రెడ్డి నవతరానికి నాయకుడు, యువతరానికి ఆదర్శప్రాయుడు అన్నారు. అతను ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు వెనిపెల్లి చందర్రావు, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, మిగతా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఆశా వర్కర్లకు లెప్రసీ సర్వే బకాయిలు వెంటనే చెల్లించాలి

### లేకుంటే 2 నుండి జరిగే లెప్రస్ సర్వేలో పాల్గొనం: జిల్లా గౌరవ అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లతో డిసెంబరు 2 నుండి 15 వరకు లెప్రసీ సర్వే చేయాలని ప్రభుత్వం నిర్దేశించిన క్రమంలో ఇప్పటికే పెండింగ్ ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని లేకపోతే 2 నుండి జరిగే సర్వేను నిలిపివేస్తామని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆద్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖా కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం డిఎంఎస్ హెచ్ ఓ పుట్ల శ్రీనివాస్ కు వినతి పత్రం ఇచ్చారు. సానుకూలంగా స్పందించిన డిఎంహెచ్ ఒ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జరిగిన ధర్నాను ఉద్దేశించి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఆశా వర్కర్లకు లెప్రసీ బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని అట్లాగే టిబి, పల్స్ పోలియో, ఎన్సీడీ పారితోషకాలు కూడా పెండింగ్ లో ఉన్నాయని ఇవన్నీ వెంటనే చెల్లించాలని కోరారు. ఆశాలు ప్రధానంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులలో ఏ ఎన్ సి టార్గెట్ల ఒకటని ఆశా వర్కర్లపై తీవ్రమైన ఒత్తిడి ఉంటుందని ఎఎన్ సీ టార్గెట్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లెప్రసీకి సంబంధించిన మూడు సంవత్సరాల బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. లేనియెడల డిసెంబర్ 2వ తారీకు నుండి 15వ తారీకు వరకు జరిగేటటువంటి లెప్రసీ సర్వే లో ఆశాలు పాల్గొనబోరని తెలిపారు. ఈ కార్యక్రమంలో



సిఐటియు జిల్లా నాయకులు పెంజర్ల సైదులు ఆశ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి. మహేశ్వరి టీ. వెంకటమ్మ, పార్వతమ్మ, జయమ్మ, నవనీత, ధనమ్మ, సైదమ్మ, లలిత, పుష్పలత, భాగ్యమ్మ, పద్మ,సునీత, జానకి, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవ లక్ష్యాలుగా ఆర్ఎస్ఎస్ పనిచేస్తుంది

ఆలేరు, డిసెంబర్ 2 (ప్రజాజ్యోతి): హిందూ సంఘటన, దేశ రక్షణ, సామాజిక సేవయే లక్ష్యాలుగా రాష్ట్రీయ స్వయంసేవక సాంగ్





పనిచేస్తుందని ఆర్ ఎస్ ఎస్ నల్లగొండ విభాగ్ కార్యవాహ శ్రీ మంత్రి ప్రగడ శ్రీధర్ అన్నారు. ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం ఆలేరు పట్టణంలోని శ్రీ రామకృష్ణ విద్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ అంటే గిట్టని సంస్థలు ఎన్ని ఆటంకాలు కలిగించిన అన్నిటినీ అధిగమించి తన కార్యకలాపాలను విరాటంకంగా కొనసాగిస్తూ వస్తుందని అన్నారు. 1925లో ఏర్పడిన ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, ఆర్ఎస్ఎస్ అంటే గిట్టని లోక్ నాయక్ జయప్రకాష్ నారాయణ ఎమర్జెన్సీ సమయంలో జైల్లో తమతో పాటు ఉన్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తల క్రమశిక్షణ, అంకిత భావాలను చూసి ఆర్ఎస్ఎస్ అంటే రెడీ ఫర్ సెల్ఫీస్ సర్వీస్ అనే కొత్త నిర్వచనంతో స్వాగించడం మర్చిపోకూడదని అన్నారు. మనమంతా శాఖల పటిష్టం చేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమానికి ముందు పట్టణ వీధుల్లో స్వయం సేవకులతో కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండి రాజుల శంకర్, కమటం రమేష్, కటకం లక్ష్మణ్, కుండే మధు, పత్తి ఆదర్శ్, చిరిగే శ్రీనివాస్, కుమార్, బడుగు జహంగీర్, పసుపు నూరి వీరేశం, తోట మల్లయ్య, నందా గంగేష్, సృజన్, పల్లా జోగి రెడ్డి, పాశం శంకర్, కొత్త బాల్ రెడ్డి, తరిగొప్పుల రమేష్, బందెల సుభాష్, గంగాధరి శివప్రసాద్ తదితరులు ఉన్నారు.

# జీవో 81 ప్రకారం వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలి

### వీఆర్ఏ జేఏసీ జిల్లా నాయకులు సిహెచ్ లక్ష్మీనారాయణ

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: జీవో నెంబర్ 81 ప్రకారం 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏ కుటుంబాల వారసులకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని వీఆర్ఏల సంఘం జేఏసీ జిల్లా నాయకులు సిహెచ్. లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండ కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ త్రిపాటి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా వీఆర్ఏ వ్యవస్థను రద్దుచేసి వివిధ ప్రభుత్వ శాఖల్లో పే స్కేల్ ఇస్తూ గత ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చిందని అప్పట్లోనే 61 సంవత్సరాలు పూర్తయిన వీఆర్ఏల కుటుంబాల వారసులకు ఉద్యోగాలు ఇవ్వడానికి జీవో నెంబర్ 81 తీసుకువచ్చారని ఇంతవరకు జీవోను అమలు చేయకుండా వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. వీఆర్ఏలంతా దళిత, గిరిజన, పేద వర్గాలని తరతరాలుగా ఈ వ్యవస్థలో ఉన్నారని అన్నారు. అనేకమంది పీజీలు, డిగ్రీలు పూర్తి చేసి ఇప్పటికే రెవెన్యూ శాఖలో పనిచేస్తున్నారని అన్నారు.

వీఆర్ఏలు తమ పే స్కేల్ కోసం పోరాడుతున్నప్పుడు అప్పటి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న ఉన్న రేవంత్ రెడ్డి తమ పోరాటానికి మద్దతు తెలిపి తమ న్యాయమైన సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 11 నెలలు అయింది.వీఆర్ఏల సమస్యలు పరిష్కారానికి ఒక కమిటీని వేసిన ప్రభుత్వం 8 నెలలు గడిచిన అతిగతి లేదని విమర్శించారు.61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల కుటుంబాల వారసులు ఎంతో ఆశతో 16 నెలలుగా ఎదురుచూస్తున్నారని ప్రభుత్వం వెంటనే వీరి ఉద్యోగాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర నాయకులు కె. నగేష్ కుమార్, జిల్లా నాయకులు ఎస్ కె. జానీ, మహమూద్, శంకరయ్య, సుధాకర్, మట్టయ్య, రవి, మహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మంగళవారం, 03 డిసెంబర్ 2024

## క్రాంతి ఫౌండేషన్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

కోదాడ టౌన్, డిసెంబర్ 2( ప్రజా జ్యోతి):
నేటి బాలలే రేపటి భావిభారత పౌరులు భారతదేశ తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా బాలల దినోత్సవం ఆనవాయితీ దానిలో భాగంగా సోమవారం కోదాడ మండల కేంద్రంలోని క్రాంతి ఫౌండేషన్ పాఠశాలలో





ఘనంగా ఉపాధ్యాయ స్వపరిపాలన దినోత్సవం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాపోలు శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయ వేషధారణలో పాఠ్యాలు బోధించే తీరును ప్రశంసించారు. నైతిక విలువలతో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి దంపతులు

కోదాడ టౌన్, డిసెంబర్ 2 ( ప్రజా జ్యోతి):
విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్





రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. పట్టణంలోని కొమరబండ వై జంక్షన్ సమీపంలోని మహాత్మా గాంధీ జ్యోతిబా పూలే బీసీ విద్యాలయాన్ని సోమవారం సందర్శించారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థులను వివరాలడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తొలుత మంత్రి ఉత్తమ్ దంపతులను విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ప్రిన్సిపాల్ శోభారాణి, గోపాలకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నిడమనూరు ,డిసెంబర్ 02(ప్రజాజ్యోతి): నిడమనూరు మండలంలోని గుంటిపల్లి గ్రామానికి చెందిన నల్లగంతుల సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో సోమవారం సోమయ్య కుటుంబ పేదరికంలో ఉందని తెలుసుకున్న గుంటిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కృష్ణయ్య మృతుడి కుటుంబ



సభ్యులకు రూ. 5వేలు ఆర్థికసాయం అందజేశారు. అనంతరం సోమయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామకాంగ్రెస్ కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు

# గురుకుల పాఠశాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

ఫుడ్ పాయిజన్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కుట్ర

కెసిఆర్ వంచన చేరి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బధనం చేసేందుకు ప్రయత్నం

డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
రాష్ట్రంలో గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజకీయ కుట్ర అని డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ విమర్శించారు.



సోమవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గురుకుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టిసారించి అభివృద్ధి చేస్తుందని అన్నారు.

దీనిని జీర్ణించుకోలేక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కెసిఆర్ వంచన చేరి గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కుట్ర చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి ప్రయత్నిస్తున్నాడని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం సంక్షేమ హాస్టల గురించి ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులకు 40 శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచిందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో గురుకుల పాఠశాల కార్యదర్శిగా ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నామినేషన్ పద్ధతిలో గురుకుల హాస్టల్లో ఎంతోమందిని నియమించుకొని తన వ్యక్తిగత బలాన్ని పెంచుకున్నాడని అన్నారు. వాళ్లంతా ఇప్పుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాటలు వింటూ ఫుడ్ పాయిజన్ గా చిత్రీకరిస్తున్నారని ఆరోపించారు.

కెసిఆర్ కు ఊడిగం చేస్తూ గురుకుల హాస్టల్లలో ఫుడ్ పాయిజన్ కుట్రకు తెర లేపుతున్నాడని ధ్వజమెత్తారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బహుజన సమాజ్ పార్టీలో చేరి ఆట్టర్ ప్లాప్ కావడంతో కెసిఆర్ వంచన చేరి రాజకీయ కుట్రలు చేస్తున్నాడని విమర్శించారు. గతంలో ఐపిఎస్ అధికారిగా, దళిత బిడ్డగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను అందరూ గౌరవించే వాళ్ళని, ఇప్పుడు ఆయన చేస్తున్న కుట్రలతో తనకున్న గౌరవాన్ని పోగొట్టుకున్నాడని ఎద్దేవ చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నాడని స్పష్టం చేశారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రాష్ట్రంలో రుణమాఫీ చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలను ఏర్పాటు చేస్తూ అన్ని వర్గాల విద్యార్థులకు ఒకే చోట విద్యను అందించేందుకు కృషి చేస్తుందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తూ ముందుకు పోతుందన్నారు. గత ప్రభుత్వంలో బడులు, గుడులు, ఏది కట్టిన ఆ పార్టీ నాయకులు కాంట్రాక్టర్ల అవతారం ఎత్తి దండుకునేవారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజకీయ కుట్టలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కుట్రలన్నింటినీ పార్టీ శ్రేణులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ విలేకర్ల సమావేశంలో నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కత్తుల కోటి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జూలకంటి వెంకట్ రెడ్డి, రేగట్ట లింగస్వామి గౌడ్, చింతపల్లి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ ప్రాంత అభివృద్ధి మా లక్ష్యం..

మోతె డిసెంబర్ 2( ప్రజాజ్యోతి ):
కోదాడ ప్రాంత అభివృద్ధి మా లక్ష్యం అని పట్టణానికి వంద పడకల ఆసుపత్రి హాస్పిటల్ ప్రజల సౌకర్యార్థం సిటీ స్కాన్ ఏర్పాటు రైతుల కొరకు అన్ని లిఫ్టులు





పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేపడుతున్నామని రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు కోదాడ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలు నీటి పారుదలై మంచి పంటలు పండే విధంగా చర్యలు తీసుకుంటాం 40 కోట్లతో రెడ్డి గుంటకు లిఫ్ట్ మంజూరు చేసాం సాగునీటికి త్రాగునీటికి విద్య కొరకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం సామాన్యులకు అనుకూలంగా వసతులు కల్పిస్తున్నాం సంవత్సర పాలనలో 10 సంవత్సరాలు చేయని అభివృద్ధి చేసి చూపించాం కాలేశ్వరం ద్వారా నీటి చుక్క రాకపోయినా ఈ వానాకాలం రాష్ట్రంలో 66.7 లక్షల ఎకరాలలో 45 లక్షల మంది రైతులు 1503 లక్షల మెట్టు వరి ధాన్యాన్ని పండించాలని దేశంలో మరెక్కడ ఇంత పంట రాలేదని మంత్రి తెలిపారు. సన్నాలకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నాం సుమారుగా 40 వేల కోట్ల రూపాయలు ఈసారి వరి ధాన్యం పంట వల్ల రైతుల ఖాతాలో జమ చేస్తున్నాం మంచిగా పాలన అందిస్తు అందరి ఆశీస్సులు పొందుతున్నాం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలుపరుస్తున్నాం మహిళలకు ఉచిత బస్సు 200 యూనిట్ల వరకు విద్యుత్తు ఉచితంగా అందిస్తున్నాం రైతు భరోసా సంక్రాంతి పండుగ తర్వాత రైతు ఖాతాలో జమ చేస్తాం వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థుల కొరకు మెస్ చార్జీలు డైట్ చార్జీలు పెంచాం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. ఈ కార్యక్రమంలో కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చందర్రావు, ఆర్డిఓ వేణుమాధవ్, ఏసీపి నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఈఈ సీతారామయ్య, మోతే తాసిల్దార్ ఎస్ సంఘమిత్ర, మాజీ జెడ్పిటిసి పందిళ్ళ పల్లి పుల్లారావు, మాజీ ఎంపీపీ ఆశ శ్రీకాంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాం... ఉత్తంకుమార్ రెడ్డి

అనంతగిరి డిసెంబర్ 2( ప్రజా జ్యోతి)
నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో మండల అభివృద్ధికి కావాల్సిన నిధులు మంజూరు చేశామన్నారు. చనుపల్లి నుండి కోదాడ వరకు ఆర్ అండ్ బి టి రోడ్లకు 20 కోట్ల రూపాయలతో నిర్మాణానికి



శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా గ్రామాల అభివృద్ధికి సాయ సహకారాలు అందిస్తామన్నారు. బిఆర్ఎస్ చెయ్యని అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తుందన్నారు. రైతులకు రుణమాఫీ అధిక మొత్తంలో చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనిదే అన్నారు. రైతాంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తు బడుగు బలహీన వర్గాల సామాన్యులకు వసతులు కల్పిస్తున్నామని అన్నారు. రైతులకు కాలేశ్వరం ద్వారా నీటి చుక్క రాకపోయినా ఈ వానాకాలం రాష్ట్రంలో 66.7 లక్షల ఎకరాల్లో 45 లక్షల మంది రైతు సోదరులు 1503 లక్షల మెట్ట వరి ధాన్యాన్ని పండించామని దేశంలో మరెక్కడ ఇంత పంట పండలేదని తెలిపారు. సన్న వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ అందిస్తున్నాం. సుమారుగా 40 వేల కోట్ల రూపాయలు ఈసారి వరి ధాన్యం పంట వల్ల రైతుల ఖాతాలో వేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెనేపల్లి చందర్రావు, మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి, వెనేపల్లి వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి కొనతం ఉమా శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి



## బుసిరెడ్డి పుల్లారెడ్డికి పలువురు నివాళులు

నిడమనూరు, డిసెంబర్ 02(ప్రజాజ్యోతి): మండలంలోని దుగ్గేపల్లి గ్రామానికి చెందిన నిడమనూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ తండ్రి బుసిరెడ్డి పుల్లారెడ్డి అనారోగ్యంతో సోమవారం మృతిచెందాడు. దీంతో నిడమనూరు



వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం దుగ్గేపల్లి గ్రామంలోని పుల్లారెడ్డి ఇంటికి వెళ్లి ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట త్రిపురారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, బిట్టు రవి,అమరేందర్ రెడ్డిలు పుల్లారెడ్డి మృతదేహానికి పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మేరెడ్డి వెంకటరమణ, కొండా శ్రీనివాస్ రెడ్డి, నంద్యాల రంగారెడ్డి,నామిరెడ్డి సంతోష్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ లు,తదితరులు, పాల్గొన్నారు.

## కేజీబీవీలో దరఖాస్తుల ఆహ్వానం

తిరుమలగిరి (సాగర్), డిసెంబర్ 02, (ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఖాళీగా ఉన్న అతిథి ఉపాధ్యాయుల పోస్టులకు అర్హులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఎం. కవిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హిందీ సిఆర్టి, పిఈటి పోస్టులు ఖాళీగా ఉన్నట్లు, ఎంపికైన ఉపాధ్యాయులు ప్రస్తుత విద్యా సంవత్సరానికి మాత్రమే పనిచేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన మహిళా ఉపాధ్యాయులు రెండు రోజుల్లో స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాలలో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

## ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### డిసిసి ఉపాధ్యక్షుడు బచ్చలకూరి బాబు

మఠంపల్లి డిసెంబర్ 2 ప్రజా జ్యోతి
మఠంపల్లి మండల కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చలకూరి బాబు పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వ



హయాంలో జరిగినటువంటి మఠంపల్లి మండల కేంద్రంలో ఉన్న గ్రామం మరియు వివిధ గ్రామాలలో అవినీతి అక్రమాలకు పాల్పడిన ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన మఠంపల్లి మాజీ సర్పంచ్ మన్యం శ్రీనివాస్ రెడ్డి,వారి అనుచరుడు ఆరోగ్య రెడ్డి పంచాయతీ కార్యదర్శి దేవరం శ్రీకాంత్ రెడ్డి,అనువారులను పోలీస్ కస్టడీలోకి తీసుకొని పూర్తిస్థాయి విచారణ చేయాలని ఇట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కోరారు.అదేవిధంగా ప్రజాధనాన్ని ఎంత అయితే దుర్యోనియోగం చేశారో అట్టి ప్రభుత్వ సొమ్మును రికవరీ చేసి ప్రభుత్వానికి చెల్లించాలని.కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ పక్షాన డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు.అలాగే సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఇట్టి విషయాన్ని పూర్తిస్థాయి విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గత పాలకుల అవినీతి పై సమగ్ర విచారణ జరపాలి

### మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

మఠంపల్లి డిసెంబర్ 2 ప్రజా జ్యోతి
మఠంపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ సర్పంచ్ గా పనిచేసిన మన్యం శ్రీనివాస్ రెడ్డి అవినీతిపై పోలీసులు సమగ్ర విచారణ జరిపించాలని మండల కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు.సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య మంజు నాయక్,మాజీ జెడ్పిటిసి సింగారపు అరుణ సైదులు,మఠంపల్లి మాజీ సర్పంచ్ ఆదూరి స్రవంతి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో పరిపాలన చేసిన బిఆర్ఎస్ నాయకులు మండలంలో అరాచక పాలన కొనసాగించారని నాయకుల పై ప్రజలపై అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురి చేశారని అవినీతి పాలన కొనసాగించారని వారన్నారు.మఠంపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి గ్రామపంచాయతీకి చెందిన వాటర్ ట్యాంకర్ ను నాలుగు సంవత్సరాలుగా ఒక పరిశ్రమలో లీజు కుదుర్చుకొని గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ భర్త ఆరోగ్య రెడ్డి,అప్పటి కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ముగ్గురు డబ్బులను సమాన వాటాలుగా పంచుకున్నారని అదేవిధంగా మండల కేంద్రంలో సాగర్ సిమెంట్ పరిశ్రమ వారు మహిళా సంఘాల కోసం వితరణ రూపంలో ఇచ్చిన రెండు కుంటల స్థలాన్ని మన్యం శ్రీనివాస్ రెడ్డి పేరున రిజిస్ట్రేషన్ చేయించుకుని ఆ భూమిని కబ్జా చేశాడు అని అన్నారు.గ్రామపంచాయతీ ద్వారా కొనుగోలు చేసిన దోమల పాగింగ్ మిషన్లు డ్రిల్లింగ్ మిషన్లు కాజేశాడు అన్నారు ప్రజల సొమ్మును అప్పనంగా మింగి ఏమీ తెలియదు అన్నట్టుగా సోషల్ మీడియా ద్వారా పోస్ట్ పెడుతున్నారని ఐదు సంవత్సరాల తన పదవీకాలంలో 90 లక్షలు గ్రామ పంచాయతీ సొమ్మును కాజేశాడన్నారు దానిపై విచారణ



నడుస్తోందని అన్నారు.ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బచ్చలకూరి బాబు,మాలోతు సక్రు నాయక్,మూడవత్ కొండ నాయక్,మల్లికంటి బుచ్చయ్య,కరీం, అప్పారావు, దుర్గయ్య గౌడ్,లూర్దుమ్మ రెడ్డి,అంతోన్ రెడ్డి,పిచ్చిరెడ్డి,ఎల్లారెడ్డి ,భూక్య కొండ నాయక్,కృపానందం,రాయలు,శౌర,గోపయ్య,వెంకటేశ్వర్లు, ఏసమల్ల రాములు,మోడె లింగయ్య,రవీందర్ నాయక్,వల్లపు దాసు హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులలో నేరస్తుడి రిమాండ్

### వెండి చైన్, వెండి బిళ్ళ స్వాధీనం: డిఎస్పి శివరామ్ రెడ్డి

నల్లగొండ డిసెంబర్ 2 (ప్రజాజ్యోతి)
నల్లగొండ పట్టణంలోని మునుగోడు రోడ్డులో గల ఓ ఇంట్లో వున్న సాయిబాబా గుడిలో దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని నల్లగొండ వన్




టౌన్ పోలీసులు పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. వివరాలను సోమవారం నల్లగొండ డిఎస్పి శివరామిరెడ్డి వెల్లడించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం నవంబర్ నల్లగొండ జిల్లా కేంద్రంలోని మునుగోడు రోడ్డులో మంచికంటి లక్ష్మమ్మ తండ్రి పర్వతాలు వుంటున్నారు.
లక్ష్మమ్మ ఇంట్లో గల సాయిబాబా గుడిలో ఉన్న తులం బరువు గల వెండి చైన్, రెండు తులాల బరువు గల వెండి లాకెట్, గుడిలోని హుండీ పగులకొట్టి అందులో ఉన్న సుమారు 4 వేల రూపాయలను గుర్తుతెలియని దొంగలు గత అక్టోబర్ 24వ తేదీన రాత్రి దొంగిలించారని లక్ష్మమ్మ నవంబర్ 14వ తేదీన ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. నల్గొండ 1 వ పట్టణ సబ్ ఇన్స్ పెక్టర్, క్రైమ్ నెంబర్ 280/2024 విభాగము 331(4) , 305(ఎ) బి.ఎన్.ఎస్ (457, 380 ఐపీసీ) లో కేసు నమోదు చేసి పరిశోదన ప్రారంబించినారు. పరిశోదనలో భాగముగా ఆదివారం సాయంత్రం నల్లగొండ పట్టణంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా నెంబర్ ప్లేట్ లేకుండా వెళ్తున్న డ్యూక్ బైక్ ని ఆపి డాక్యుమెంట్స్ అడుగగా అనుమానస్పదంగా సమాధానాలు చెప్తూ ఉండటంతో, అదుపులోకి తీసుకుని విచారించారు. తన పేరు పోలిశెట్టి కార్తీక్ తండ్రి యాదగిరి మాధవ్ నగర్ నల్లగొండ కు చెందిన వ్యక్తినని మోటార్ సైకిల్ ని పంజగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. అదే విధంగా నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లో మునుగోడ్ రోడ్డు లో సాయి బాబా గుడిలో దొంగతనం చేసిన విషయం కూడా ఒప్పుకున్నాడు. అతని నుండి వెండి చైన్, వెండి బిళ్ళ ని స్వాధీనం చేసుకున్నాం. నేరస్థుడు గతములో నల్గొండ వన్ టౌన్, టూ టౌన్, సంగారెడ్డి, గుంటూర్, జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిదిలో 6 దొంగతనలు చేసి అరెస్టు అయి బెయిల్ పై బయటకి వచ్చాడు. వచ్చిన వెంటనే, జైల్ లో పరిచయం అయిన ధనావత్ తిరుపతి తో కలిసి పంజగుట్ట పోలీస్ స్టేషన్ లో మోటార్ సైకిల్ దొంగతనం, ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ లో ఒక ఇంట్లో దొంగతనం, నల్గొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో మోటార్ సైకిల్ దొంగతనం,ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో ఆటో దొంగతనం,నార్కెటపల్లి పోలీస్ స్టేషన్ పరిదిలో ఇంట్లో దొంగతనం, హాలియా పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంట్లో దొంగతనం మొత్తం 8 దొంగతనాలు చేశాడని డిఎస్పి వివరించారు. ఈ నేర పరిశోధనలో పాల్గొన వన్ టౌన్ సిఐ ఏ. రాజశేఖర్ రెడ్డి, సీసీఎస్ ఇన్స్పెక్టర్ జితేందర్ రెడ్డి,ఎస్ఐ సురేష్, సిబ్బంది విష్ణు,షకీల్, దుర్గయ్య సైదులును డీఎస్పీ అభినందించారు.

## కానిస్టేబుల్ హత్య కేసులో.. కొత్త ట్విస్ట్

ఇబ్రహీంపట్నం, నవంబర్ 2: కానిస్టేబుల్ నాగమణి హత్యలో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తొలుత పరువు హత్య అనుకున్నప్పటికీ కారణాలు వేరే ఉన్నాయని తెలుస్తున్నది. హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న నాగమణి సోమవారం ఉదయం హత్యకు గురయ్యారు. ఇది పరువు హత్య అని తొలుత భావించినప్పటికీ పోలీసుల విచారణలో ఆస్తి గొడవలే కారణమని తెలుస్తున్నది. రాయపోల్‌కు చెందిన నాగమణి గత నెల 1న.. అదే గ్రామానికి చెందిన శ్రీకాంత్‌ను యాదగిరిగుట్టలో కులాంతర వివాహం చేసుకున్నది. అనంతరం వారు హయత్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. ఆదివారం సెలవు కావడంతో నాగమణి తన సొంత గ్రామానికి వెళ్లారు. అయితే సోమవారం ఉదయం స్కూటీపై డ్యూటీకి



వస్తుండగా.. కారులో వెంబడించిన తమ్ముడు పరమేష్ ఆమెను ఢీకొట్టాడు. అనంతరం కొడవలితో మెడ నరికి చంపాడు. దీంతో అతడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. విచారిస్తున్నారు. ఈ క్రమంలో ఆస్తి కోసమే చంపినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. నాగమణికి తల్లిదండ్రులు లేకపోవడంతో పరమేశ్ అన్నీ తానే చూసుకున్నాడు. కాగా ఆమెకు ఇదివరకే వివాహమై విడాకుల కూడా అయ్యాయి. దీంతో తమ వారసత్వంగా వచ్చిన భూమిని మొదటి వివాహం తర్వాత తమ్ముడికి ఇచ్చేసింది. అయితే రెండో పెండ్లి చేసుకున్న తర్వాత.. ఆ భూమిలో వాటా ఇవ్వాలని గత కొంతకాలంగా తమ్ముడిపై ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తున్నది. దీంతో అక్కపై కోపంతో ఉన్న పరమేశ్ ఆమెను హత్యచేశాడు.

# ఆహారంలో నాణ్యత లోపించవద్దు

– సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

## మైనార్టీ గురుకులంలో ఆకస్మిక తనిఖీలు

మిర్యాలగూడ, డిసెంబర్ 02,( ప్రజాజ్యోతి ): ఆహారంలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని, నాసిరకం పదార్థాలు





వాడితే చర్యలు తప్పవని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. సోమవారం మిర్యాలగూడ డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు, తహసిల్దార్ హరిబాబులతో కలిసి మైనార్టీ గురుకులం లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులను సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ప్రశ్నించి, తెలుసుకున్నారు. వంట గదిలో విద్యార్థులకు తయారుచేసిన భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మెస్ చార్జీలను కూడా పెంచిన నేపథ్యంలో మెనూ పాటిస్తూ నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందజేయాలని ఆదేశించారు. సమస్యలేమున్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఆయన వెంట సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల బడ్జెట్ లో నాణ్యమైన వైద్యం అందించి మెప్పు పొందాలి...!

– ఆనంద్ చెస్ట్ అండ్ జనరల్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, డిసెంబర్ 02,( ప్రజాజ్యోతి ): పేదలకు తక్కువ ధరలోనే నాణ్యమైన వైద్యం అందించి మెప్పు పొందాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ )అన్నారు.సోమవారం మిర్యాలగూడ పట్టణంలో ఇస్లాంపురంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఆనంద్ చెస్ట్ అండ్ జనరల్ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని పేదలందరికీ మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని కోరారు. పేదల బడ్జెట్లోనే మెరుగైన వైద్యం అందించి ప్రజల మన్నన పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, వార్డ్ కౌన్సిలర్ గని, డాక్టర్ రోహిత్ మీసా, డాక్టర్ శివకుమార్, గద్దల ప్రసాద్,హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ కత్తుల ఆనంద్, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.



# మైత్రి ట్రాన్స్ క్లినిక్ ట్రాన్స్ జెండర్ క్లినిక్ ను ప్రారంభించిన కలెక్టర్

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: ప్రజా పరిపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా సోమవారం నల్గొండ





జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో నిర్వహించిన ఆరోగ్య ఉత్సవాల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.హైదరాబాద్ లోని హెచ్ఎండిఏ గ్రౌండ్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆరోగ్య ఉత్సవాల కార్యక్రమం కింద ట్రాన్స్ జెండర్ క్లినిక్ లను, అంబులెన్సును వర్చువల్ విధానంలో ప్రారంభించగా, జిల్లా కలెక్టర్ తో పాటు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ట్రాన్స్ జెండర్ల కై ఏర్పాటుచేసిన మైత్రి ట్రాన్స్ క్లినిక్ ట్రాన్స్ జెండర్ క్లినిక్ ను ప్రారంభించారు. అంతేకాక ట్రాన్స్ క్లినిక్ ద్వారా ట్రాన్స్ జెండర్లకు నిర్వహించే వివిధ రకాల పరీక్షలను దగ్గరుండి ఆమె పరిశీలించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, ఆసుపత్రి సూపరింటెంట్ అరుణకుమారి, డెర్మటాలజీ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ నరసింహారావు నేత, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుగా ఎస్ కే యాకూబ్ ఎన్నిక



గరిడేపల్లి,డిసెంబర్ 02(ప్రజా జ్యోతి): సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులుగా గరిడేపల్లి మండలం అబ్బిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఎస్ కే యాకూబ్ ఎంపికయ్యారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో మూడు రోజులపాటు జరిగిన సిపిఎం పార్టీ జిల్లా మూడో మహాసభలలో జిల్లా కమిటీ సభ్యులుగా యాకూబ్ ను ఎంపిక చేశారు. షేక్ యాకూబ్ ప్రస్తుతం గరిడేపల్లి మండలం సిపిఎం పార్టీ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. 1989లో సిపిఎం పార్టీలో సభ్యునిగా ఉన్న యాకూబ్ 1990లో అబ్బిరెడ్డిగూడెం గ్రామ శాఖ కార్యదర్శిగా పనిచేశారు. అనంతరం 2007లో ట్రాక్టర్ల సంఘం గరిడేపల్లి సిఐటియు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. నాలుగు సార్లు మండల కార్యదర్శిగా ఎన్నికై పనిచేస్తున్న యాకూబ్ ను జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎంపిక చేయడం పట్ల పలువురు సిపిఎం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యాకూబ్ మాట్లాడుతూ సిపిఎం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# ఆర్థిక సహాయం అందజేత

వలిగొండ డిసెంబర్ 02(ప్రజాజ్యోతి న్యూస్): వలిగొండ మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన సుక్క నర్సమ్మ అనారోగ్యంతో రెండు కిడ్నీలు చెడిపోగా హైదరాబాదులోని మేడిపల్లి జెపి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి ఆసుపత్రికి వెళ్లి నర్సమ్మ కుటుంబాన్ని పరామర్శించి ఆరోగ్యంపై వైద్యులను అడిగి తెలుసుకొని10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజేఆర్ టీం సభ్యులు మరియు రెడ్ల రేపాక గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.



# నల్లగొండ ఆర్ఎంగా జాన్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: నల్లగొండ ఆర్టీసి ఆర్ఎం గా టి. జాన్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన నిజామాబాద్ నుండి నల్లగొండకు బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు నల్లగొండ ఆర్ఎంగా పనిచేసిన రాజశేఖర్ సికింద్రాబాద్ కు బదిలీ అయ్యారు. నూతన ఆర్ఎంగా బాధ్యతలు చేపట్టిన జాన్ రెడ్డి మాట్లాడుతూ సిబ్బంది సహకారంతో నల్లగొండ రీజియన్ ను లాభాల బాటలో రాష్ట్రంలోని మిగిలిన రీజియన్ ల కంటే ముందుండేలా పనిచేస్తానని అన్నారు. సిబ్బంది సంస్థ లాభాల బాటలో పయనించేలా శక్తి వంచన లేకుండా పనిచేయాలని కోరారు.

# ఎస్సైని కలిసిన నూతన కానిస్టేబుళ్లు

గరిడేపల్లి,డిసెంబర్ 02(ప్రజా జ్యోతి): గరిడేపల్లి పోలీస్ స్టేషన్ లో నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుల్లు ఎస్సై చలికంటి నరేష్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. 2024





బ్యాచ్ కు చెందిన 5 గురు కానిస్టేబుళ్లు, 3 గురు మహిళా కానిస్టేబుల్లు మొత్తం 8 మంది గరిడేపల్లి పోలీస్ స్టేషన్లో సోమవారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ పోలీస్ వృత్తి ఎంతో బాధ్యతాయుతమైనదని,ఆ బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని కానిస్టేబుల్ లకు సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాలను కచ్చితంగా పాటిస్తూ మంచి పేరు సంపాదించాలన్నారు. బాధ్యతలు నిర్వహించే క్రమంలో తమ సహకారం ఖచ్చితంగా ఉంటుందని ఎస్సై తెలియజేశారు.

# ఎయిడ్స్‌పై అవగాహన పెంపొందించుకోవాలి : ప్రిన్సిపల్ ప్రసన్న కుమారి

గరిడేపల్లి,డిసెంబర్ 02(ప్రజా జ్యోతి): ఎయిడ్స్ పట్ల ప్రజలు అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ జె.ప్రసన్నకుమారి






అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి ఆదర్శ పాఠశాలలో విద్యార్థులతో కలిసి హెచ్ఐవి,ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.గ్రామంలో వివిధ కూడలిల మధ్యలో విద్యార్థులు ప్లకార్డులు,స్లోగన్లతో ప్రజలకు హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు.ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇప్పటికి చాలా గ్రామాలలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన లేదని దీన్ని రూపుమాపడం అవగాహన మరియు నివారణ ఉత్తమ రక్షణ" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.